THE ANDHRA PATRIKA ,MADRAS.
ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు నెం. 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

318081

శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 182 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 4-10-1951 వెల 1 అణా, హోల్సేల్ 0-1-2.

పులిచింతల ప్రాజెక్టు సాంకేతికంగా నిర్మాణసాధ్యమేనట

'మత విద్వేషశక్తులను ప్రభుత్వం వజ్రహస్తంతో అణచివేస్తుంది'

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

భూస్వాములు పరిసరరాజ్యాల పరిస్థితులను గమనించి తీరాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 2: ఈ దేశ యిక్కడ గాంధీ జయంతి ఉత్సవ పండర్భాన జరిగిన ఒక బ్రహ్మాండమైన సమావేశంలో ఉపన్యసిస్తూ, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ, "దేశంలో ఏ వ్యక్తిగానీ మతభేదాలు కారణంగా ఎవరిమీద పెయ్యిచేసుకొన్నాసరే, అట్టివారిని ప్రభుత్వం వజ్రహస్తంతో నిర్దాక్షిణ్యంగా అణచివేయగలదు" అని తీవ్రంగా హెచ్చరించారు.

"నేనూ నా ప్రభుత్వమూ అధికారంలో నున్నంత వరకూ మతశక్తులను ఈ దేశంలో తల ఎత్తనిచ్చేమాటకల్ల," అని ఉద్ఘాటించారు.

"ప్రజలలో కలహబీజాలు నాటుతున్న ఈ విధ్వంసకశక్తులకు ఎంతమాత్రం ఆశ్రయం ఇవ్వటం తగదు. మనిషికీ మనిషికీ మధ్య మతిపరమైన వ్యత్యాసాలు పెంచడమనే దురాత్మర్గాన్ని ఈ మతశక్తులు యికనైనా విరమించుకోవకపోయినట్లయితే ఆ మతశక్తులను ప్రభుత్వం తన యావచ్ఛక్తిని వినియోగించి రూపుమాపవలసి వుంటుంది. మతతత్వంతో ఏ విషయంలోగానీ రాజీకి దిగడం అనేది అసంభవం. ఈ మతపక్షాలు అనుసరించే కేవలం మతపక్షాలు మాత్రమే కావు. కొన్నిసార్లు తోటి మిత్రులే వాటి అసలు రంగు బైటపడిపోతుంది. ఫాసిజం యొక్క పొరపాటుయ్యం అంతా వాటిలో ఘనీభవించివుంది. మతమనే మేలి ముసుగుతో ఈ ఫాసిస్టు సంస్థలు ప్రజలను ఉన్మాదపరచి వశీకరించుకోవాలని చూస్తున్నాయి. ఇట్టిసంస్థలు ఒక్కొక్కప్పుడు తమ తీవ్రతాన్ని కొంతవరకూ పాధించగల్గటంకూడా కద్దు. కాని అంతిమంగా అందువల్ల ఆ సంస్థలకు, దేశానికి కూడా సర్వనాశనం అనివార్యం అవుతుంది. ఇందుకు సుప్రసిద్ధమైన దృష్టాంతం ఒకటి ఇటీవలనే మనకళ్ళతో మనం చూశాం. హిట్లరు ఏవిధంగా అధికారంలోకి వచ్చిందీ, వచ్చి తనకు తాను నాశనం ఆపాదించుకోవడమేగాక తనతోపాటు యావత్తు జర్మనీని ఎలా అధోగతిపాలుచేసిందీ ప్రపంచం అంతా ఎరిగివున్న విషయమే."

హిందూ కోడ్ బిల్లు ప్రస్తావనతెచ్చి వ్యవధి లేనందున ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో దానిని కానవసం చెయ్యలేక పోయామని చెబుతూ, పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఈ బిల్లును నేను నా ప్రాణంతో సమానంగా తరిగణిస్తున్నాను. నా కంఠంలో ఊపిరి వున్నంతవరకు, నేను దీనిని జలపరచితీరుతాను. భారతీయ సమాజం పురోగమించాలంటే ఈ బిల్లును కానవంచేసి తీరాలని నా విశ్వాసం. హిందూ కోడ్ బిల్లును కానవంచేస్తే వచ్చే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసుకు వోటుచెయ్యరని కొందరు అంటుండగా విన్నాను. ఈ మాట నిజమేఅయితే, ఈ హిందూ కోడ్ బిల్లును పురస్కరించుకొని నా కాంగ్రెసుమీద తనకు అయిష్టం కలిగిందని ఎవరైనా అనేట్లయితే, ఆయనకూ ఆయనవోటుకూ కూడా ఒక పెద్ద నమస్కారం; అటువంటి వాడి వోటుమనకు కుమ్మాటికీవద్దు. తన మనుషులచ్చినవారికే తన ఆ వోటును నిర్మొహమాటంగా వేసుకోమనండి."

అనంతరం జమీందారీల రద్దుసంగతి ఎత్తుకొని, గడిచిన నాలుగేళ్ళలో ఈ వ్యవహారాన్ని తాము సాంతంపూర్తి చెయ్యలేక పోయినందుకు విచారాన్ని వెలిబుచ్చారు. అయితే యీ పూర్తి చెయ్యకపోవడానికి తమ ప్రయత్నలోపం కారణంకాదనీ, న్యాయశాస్త్ర సంబంధమైన చిక్కులకొన్ని అడ్డువచ్చినందువల్ల తాత్కాలికంగా ఆ కార్యక్రమానికి అభ్యంతరంకల్గిందనీ, పండిట్ నెహ్రూ వివరించేశారు. ప్రభుత్వం ఇవాళగాకపోతే, రేపటికైనా యీ కార్యక్రమాన్ని యావత్తూ పూర్తిచెయ్యటానికి కంకణం ధరించివుంది. తామా నిశ్చయాన్ని ఎంతమాత్రం సడలించుకోనేది లేదు. అని కూడా ఆయన హామీఇచ్చారు.

హిందూ మహాసభ జనసంఘం

(2-వ పేజీ చూడండి)

చైనా ద్వితీయ వార్షికోత్సవం

పెకింగులో బ్రహ్మాండమైన సైనిక ప్రదర్శనలు

పెకింగ్, అక్టోబరు 3: చైనా రిపబ్లిక్ ద్వితీయవార్షికదినోత్సవాల సందర్భంలో నేడు పెకింగ్‌లోని టియన్ అమెయిన్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన పరేడ్ జరిగినది. చైనాలోని వివిధజిల్లాల ప్రతినిధులు, సాయుధ బలాలుమొత్తం దాదాపు 8 లక్షల మంది ఈ పరేడ్‌లో పాల్గొన్నారు.

చైనా ప్రభుత్వాధ్యక్షుడు మావో సేటుంగ్ సైనికవందనం స్వీకరించారు. క్రిందటివారం బర్మారాయబారికి స్వాగతమిస్తూ "ఇండియా, బర్మా, ఇండోనీషియా, చైనాలకాల ప్రజలు ఏకమత్యం ప్రపంచశాంతికి అత్యంత ప్రధాన" మని మావో సేటుంగ్ చెప్పారు.

అభ్యర్థుల గుణగణాలపై ప్రధాని నెహ్రూ వివరణ

గ్వాలియర్, అక్టోబరు 3: పండిత నెహ్రూ నిన్న తమను కలుసుకొని మాట్లాడిన మధ్య భారత్ కాంగ్రెస్ ఎన్నికల బోర్డుసభ్యులకు ఈ క్రింది సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది:

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో నిర్యదించిన పాంథిక-ఆర్థిక పునర్నిర్మాణ విధానాన్ని అంగీకరించిన వారినే అభ్యర్థులుగా ఎంచుకోవాలి. కొంగుబడాలు వ్యాపారస్థులను అభ్యర్థులుగా ఎంచుకొనగూడదు వీరు పార్లమెంటులో చేరడం అనర్థదాయకం. దనికులు పేదలకష్టాలు తెలుసుకోలేరు. గనుక మధ్యతరగతులవారిని అభ్యర్థులుగా ఎంచుకోవాలి ఎన్నికలను వ్యయంగా. నిర్విరోధంగా జరపాలి. ఇందుకు అవసరమైన వాతావరణంకల్పించాలి. కాంతికి భంగం కలిగించేవారిపై తగిన చర్య గైకొనేవిధి అధికారులపైవున్నది."

కామన్వెల్తు సేనానుల రహస్యసమావేశం

రక్షణ సన్నాహాలపై చర్చకు బ్రిటన్ ఆహ్వానం

లండన్, అక్టోబర్ 3: కామన్వెల్తు దేశాల సర్వసేనానులందరూ జూన్ మినిస్టర్ అనేచోట 17 న ఒకరోజుపాటు రహస్యసమావేశంలో జరపటానికి రావలసిందని బ్రిటన్ ఆహ్వానించినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చినది.

ఈసమావేశంలో బ్రిటిష్ సర్వసేనాని ఫీల్డుమార్షల్ స్లిం సైనిక పరిస్థితులను సమీక్షిస్తారనీ, తరవాత సర్వసేనానులంతా కలిసి కామన్వెల్తు దేశాలరక్షణ పరిస్థితులనూ, అంతర్జాతీయ వ్యూహాలనూ, సూచిత ఆయుధాలనూ చర్చిస్తారనీ తెలుస్తున్నది. ఇందులోపరస్పరఅభిప్రాయాలను తెలుసుకొనటమేకాని, నిర్ణయాలేవీ జరగవని కూడా తెలుస్తున్నది.

వార్ మినిస్టర్ అన్నది బ్రిటిషు రేపిక ఆయుధాల శిక్షణాకేంద్ర కార్యాలయం. సమావేశానికి ఇండియా దక్షిణాఫ్రికా సర్వసేనానులు మినహా మిగిలిన కామన్వెల్తు దేశాల ప్రతినిధులంతా పస్తారనీ, ఆ ఉభయులకు బదులు వారి ప్రతినిధులు పస్తారనీ తెలుస్తున్నది.

బ్రిటిష్ కామన్వెల్తు సేనానుల పోటీ

లండన్, అక్టోబరు 3: ఈ నెలలో జరిగే బ్రిటిషు పార్లమెంటు ఎన్నికల్లో బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ 10 స్థానాలకే అభ్యర్థుల్ని నిలబెడుతుందని తెలుస్తున్నది. అయితే అందులో ఇద్దర్ని కన్సర్వేటివ్ పార్టీవారు చర్చిల్ మీదనూ, లేబర్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి మారిజన్ మీదనూ తప్పకుండా పోటీచేస్తారు.

క్రిందటి ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ 100 స్థానాలకు పోటీచేసి, అంతకు ముందు ఉన్న రెండుస్థానాలనుకూడా గోల్పోయింది.

జెకొస్లోవాకియాతో వ్యాపారం బంద్

ట్రూమన్ ఆదేశం

వాషింగ్టన్, అక్టోబర్ 3: సరుబర్ 1 వ తేదీ నుంచీ, జెకొస్లోవాకియాకు వర్తిస్తున్న వాణిజ్య సౌకర్యాలన్నీ రద్దుకావలసిన ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఉత్తరువు చేశారు.

కమ్యూనిస్టు దేశాలకు ఇవ్వబడ్డ వాణిజ్య సౌకర్యాలను రద్దుచేయాలని అమెరికను కాంగ్రెసు ఇచ్చిన ఆదేశం ప్రకారం ఈ ఉత్తరువు చేయబడ్డది.

45 మంది సభ్యులతో నేపాల్ ప్రభుత్వానికి సలహాసంఘం

త్రిభువనమహారాజా అధికారప్రకటన

ఖాట్మాండు, అక్టోబర్ 3: నేపాల్ మహారాజా త్రిభువన విక్రమదేవ్ నేటి సాయంత్రం 45 మంది సభ్యులతో ఒక ప్రభుత్వ సలహాసంఘాన్ని నియమించారు. తన మంత్రివర్గానికి ఈసంఘం సలహా ఇస్తుందనీ, దాని నియమాలు తరవాత ఏర్పాటు చేయబడతాయనీ ఆయన తన ప్రకటనలో పల్లడించారు.

ఈసలహాసంఘాన్ని ఏర్పాటు చేయటంవల్ల ఎక్కువమంది ప్రజాప్రతినిధులకు పరిపాలనతో సంబంధం ఏర్పడగలదని మహారాజా అన్నారు.

ఈసంఘంలో 10 మంది మంత్రులు ఎన్నో అధికారులూ సభ్యులుగా ఉన్నారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. పి. కొయిరాలా దీనికి సభ్యుడు. ఆయనే దీనికి అధ్యక్షుడు కూడా కావచ్చునని తెలుస్తున్నది.

హైదరాబాద్ శాసనసభ

వరంగల్లు జిల్లానుండి కాంగ్రెస్ అభ్యర్థులు

వరంగల్లు, సెప్టెంబరు 29: ఈ జిల్లా నుండి కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేయటానికి దిగిన పేర్కొన్న 11 మందిని హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని ఆంధ్ర సభ్యులు ఎంచినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

జమలాపురం కేశవరావు, కూడపాటి రామచంద్రరావు, కొమరగిరి నారాయణరావు, కొలిపాక వెంకటరావు, మహమ్మద్ షేర్, మహబూబ్ షేగ్, జలగం వెంకటరావు, తీగల కృష్ణారెడ్డి, కొండా లక్ష్మణ బాపూజీ, కృష్ణాజులాల పంచకుల సంఘం వారు పులిచింతల ప్రాజెక్టుసుగూర్చి ప్రభుత్వానికి సమర్పించిన విజ్ఞప్తిని విచారించవలసిందిగా చీఫ్ ఇంజనీరును ఆజ్ఞాపించారు. దాని ప్రకారంవారు ఈ మధ్య సేకరించిన అన్నిటినీ చూచి వచ్చారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తీవ్రంగా ఆలోచనలో ఉన్నప్పుడు, రాష్ట్రం నిర్మాణం అయ్యే పక్షంలో కృష్ణా పెన్నాడు ప్రాజెక్టు స్థితి ఏమవుతుందనీ, ఏదీ ఏమైనా కృష్ణపైన, పెన్నపైన రిజర్వాయర్లు కట్టే సమయ త్రిలోనే తాము వ్యవహరిస్తున్నామనీ, వారు ప్రాసినట్లు తెలుయవస్తున్నది.

పబ్లిక్ వర్క్సు మంత్రి భక్తవత్సలం గారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి దర్శించి, పులిచింతలగూర్చి చీఫ్ ఇంజనీరు నివేదిక వచ్చినదా అనిఅడుగగా, ఆయన ఆస్థలం చూచివచ్చాక ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. మళ్ళీ నేను అయన్ను కలుసుకోలేదు," అన్నారు.

బ్రిటిష్ కార్మికపక్ష కార్యనిర్వాహకవర్గం

బెవాన్ వర్గంవారికి విజయం

స్కార్‌బరో, అక్టోబరు 2: బ్రిటిష్ కార్మికపక్ష నూతన కార్యనిర్వాహకవర్గానికి జరిగినఎన్నికలలో బెవాన్‌నాయకత్వం క్రిందవున్న తిరుగుబాటుదారుల వర్గం విజయం సాధించినది.

అధిక సంఖ్యాబలం కలిగిన కార్మిక సంఘాలుమాత్రం ప్రభుత్వానికి బలపరిచినవి.

కార్యనిర్వాహకవర్గంలో 12స్థానాలకు కార్మికసంఘాలు పన్నెండు ఎన్నుకొనవలసివున్నది. ఈ 12 స్థానాలను ప్రభుత్వపక్షవర్గంవారే ఆక్రమించుకున్నారు. నియోజకవర్గాలనుండిఎన్నుకొనవలసిన తతిమ్మా ఏడుస్థానాలలో నాలుగింటిని ఎన్యూరిన్ బెవాన్‌వర్గం వారు ఆక్రమించుకొన్నారు. ఈఎన్నికలలో కూడా బెవాన్‌కే అత్యధిక సంఖ్యాకమైన ఓట్లుదక్కినవి. ఆయనకు మొత్తం 8,58,000 ఓట్లు వచ్చినవి. బెవాన్ అనుయాయులలో ప్రముఖురాలైన బార్బరా కాజిల్ ఎన్నికలలో గెలుపొందినది. ఆమెతో పోటీచేసిన రక్షణ శాఖామంత్రి షిన్‌వెల్ ఓడిపోయారు. టామ్‌డ్రైబర్గ్. ఆయనకు మెజార్టీలు తిరిగి వారిస్థానాలకుఎన్నుకొనబడ్డారు.

బెవాన్ బ్రిటిష్ ప్రధాని అయే అవకాశం

లండన్, అక్టోబరు 2: "రాబోయే ఎన్నికలలో కార్మికపక్షం గెలుపొందినట్లయితే ఆ పార్టీలోని వామపక్షం వారి నాయకుడైన ఎన్యూరిన్ బెవాన్ ప్రధానమంత్రి కావచ్చు" నని బ్రిటిష్ లిబరల్ పక్ష నాయకుడు క్లిమెంట్ డేవిస్ నేటిరాత్రి సూచించారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "పునరాయుధధారణ కార్యక్రమం కొనసాగించాలని అట్లీ, ఆ కార్యక్రమానికి అయ్యేవ్యయం తగ్గించాలని బెవాన్ వాదిస్తున్నారు. ఆ ఉభయులలో చివరికి బెవాన్ గెలుపొందవచ్చు."

కొరియాలో శాంతిస్థాపన వకాశం లేనట్లేనట

కమ్యూనిస్టు షరతుల పరిశీలన

పెకింగ్, అక్టోబరు 3: "కొరియాలో ఇంతలోశాంతి ఏర్పడే సూచన లేమీ కన్పించడం లేదని ఇక్కడి విషయజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు."

ఐక్యరాజ్యాలు అధమం ఈ క్రింద చెప్పిన రెండు షరతులకైనా అంగీకరిస్తేగాని, చైనా యుద్ధాన్ని విరమించేటట్టులేదు. ఆ షరతులేవనగా ఒకటి, సమితి సైన్యాలను 88 వ అక్షాంశరేఖ దిసువకు ఉపసంహరించడం; రెండు, కొరియానుంచి విదేశీ సైన్యాలు ఉపసంహరించడం" అని పీ. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

"తమ ఈ రెండు షరతులకు, ఐక్యరాజ్యాలు అంగీకరిచ్చి తప్పజేయ దగ్గ దన్ని విరమించడం ఈలోగా తొందరపడడం అనవసరం అని చైనా ధోరణి. ఇక్కడి సూచనలనుబట్టిచూస్తే, కొరియాలో యుద్ధ విరమణ సంప్రతింపులు ఎంతకాలానికీ ఎటూ తెగకుండా పాకులాడుగా సాగేటట్టువున్నాయి. అసలు విషయాలమీద పిడివాదానికి పడితే అవకాశం లేకపోతే, ప్రతిష్ఠకోసం పెనగులాడుట సహజంగా ప్రారంభం అవుతాయి. ఇప్పుడు కొరియాలో జరుగుతున్నదికూడా ఇదే. దూరప్రాచ్యంలోను పసిఫిక్‌లోను అమెరికా అనుసరిస్తున్న విధానం చైనా ప్రజలకు చాలా ఆశంక కల్గిస్తున్నది. జపానుపంథి ఒడంబడిక వ్యవహారం చూసినా, ఫార్మోసా సంగతి చూసినా, అమెరికా మీద వారికికల్గిన అనుమానాలు మరింత పెచ్చు పెరుగుతున్నాయి.

పోతే, తూర్పు యూరోపు యుద్ధంవల్ల చైనాకు ఒకవిధంగా లాభమే కలిగిందని చెప్పాలి. ఈ యుద్ధంపేరుతో చైనాప్రభుత్వం దేశంలో పెద్దఎత్తున విరాళాలూ ఆదీ పోగుచెయ్యడమేగాక, జాతీయ సైన్యాన్ని అసంఖ్యాకంగా వృద్ధిచెయ్యడమే గాక పరిశ్రమలకు వ్యవసాయానికీ దోహదంకూడా లభించింది.

మునుపటి కృతులైన జపాన్ సైన్యాలతో 15 ఏళ్ళ పాటు నిరాయుధంగా పోరాటం సాగించిన చైనాకు ఇప్పుడు ఈ కొరియాయుద్ధాన్ని సాగించడం ఒకక్రమంలోనిదికాదని చైనాజాతీయుల నాతరిస్థాసం.

'నూనె వివాదంపై అమెరికా రాజీకృషి

బ్రిటిష్ పత్రిక సూచన

లండన్, అక్టోబర్ 3: నూనె ఉత్పత్తి నిర్వహణకు పర్షియన్ కంపెనీ కొనడానికీ, నూనె అమ్మకానికీ అంతర్జాతీయ సంస్థ కొనడానికీ ఏర్పాటు చేసి, తద్వారా పర్షియా నూనె వివాదంలో రాజీ కుదర్చటానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని డెయిలీ టెలిగ్రాఫ్ రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఆంగ్లో ఇరానియన్ కంపెనీ డైరెక్టర్లలో ఒకరు కిందటి ఆదివారంనాడు న్యూయార్కు లో ఆ యా అంశాలు ప్రతిపాదనపై సంప్రదించటానికి అయి ఉంటుందని అతడు సూచించాడు.

బ్రిటిష్ సిబ్బంది ఖాళీ మొదలు

క్రూయిజర్ మారిషస్ అక్టోబర్ 3: పర్షియాలో ఉన్న బ్రిటిషు నూనె సిబ్బంది 280 మందినీ ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి చెందిన లాంచీలు మారిషస్ యుద్ధనౌకకు చేర్చటం ప్రారంభించినవి. ఖాళీ చేయటానికి ఇవ్వబడ్డ గడువుకి 4 గంటలలోపల మొదటి జట్టు మారిషస్‌ను చేరుకున్నారు.

సమితి సేన వెనుకంజ

టోక్యో, అక్టోబరు 3: నేడు కొరియా తూర్పు, మధ్యరంగాలలో అనేక చోట్ల కమ్యూనిస్టులు ఎదురుదెబ్బతీయటంవల్ల సమితిసేనలు చాలాచోట్ల కొద్దిగా వెనక్కు తగ్గినవని మిత్రసేనల ప్రకటన తెలియజేసినది. 88 వ అక్షాంశరేఖకు 10 మైళ్లు ఉత్తరాన ఉన్న చోర్వాన్ సమీపంలో మిత్రసేనలు కొత్తదాడినిచేసినవి. కాని కమ్యూనిస్టులు దృఢంగా ప్రతిఘటించారు.

మధ్యరంగంలో పంచాంగ్ పర్వతాన్ని తీవ్రపోరాటం సాగుతున్నది.

కామన్వెల్తు సేనానుల రహస్యసమావేశం

రక్షణ సన్నాహాలపై చర్చకు బ్రిటన్ ఆహ్వానం

లండన్, అక్టోబర్ 3: కామన్వెల్తు దేశాల సర్వసేనానులందరూ జూన్ మినిస్టర్ అనేచోట 17 న ఒకరోజుపాటు రహస్యసమావేశంలో చరలు జరపటానికి రావలసిందని బ్రిటన్ ఆహ్వానించినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చినది.

ఈసమావేశంలో బ్రిటిష్ సర్వసేనాని ఫీల్డుమార్షల్ స్లిం సైనిక పరిస్థితులను సమీక్షిస్తారనీ, తరవాత సర్వసేనానులంతా కలిసి కామన్వెల్తు దేశాలరక్షణ పరిస్థితులనూ, అంతర్జాతీయ వ్యూహాలనూ, సూచిత ఆయుధాలనూ చర్చిస్తారనీ తెలుస్తున్నది. ఇందులోపరస్పరఅభిప్రాయాలను తెలుసుకొనటమేకాని, నిర్ణయాలేవీ జరగవని కూడా తెలుస్తున్నది.

వార్ మినిస్టర్ అన్నది బ్రిటిషు రేపిక ఆయుధాల శిక్షణాకేంద్ర కార్యాలయం. సమావేశానికి ఇండియా దక్షిణాఫ్రికా సర్వసేనానులు మినహా మిగిలిన కామన్వెల్తు దేశాల ప్రతినిధులంతా పస్తారనీ, ఆ ఉభయులకు బదులు వారి ప్రతినిధులు పస్తారనీ తెలుస్తున్నది.

బ్రిటిష్ కమ్యూనిస్టుల పోటీ

లండన్, అక్టోబరు 3: ఈ నెలలో జరిగే బ్రిటిషు పార్లమెంటు ఎన్నికల్లో బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ 10 స్థానాలకే అభ్యర్థుల్ని నిలబెడుతుందని తెలుస్తున్నది. అయితే అందులో ఇద్దర్ని కన్సర్వేటివ్ పార్టీవారు చర్చిల్ మీదనూ, లేబర్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి మారిజన్ మీదనూ తప్పకుండా పోటీచేస్తారు.

క్రిందటి ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ 100 స్థానాలకు పోటీచేసి, అంతకు ముందు ఉన్న రెండుస్థానాలనుకూడా గోల్పోయింది.

3 నెలల్లో 261 కోట్ల డాలర్లు లోటు

—(o)—

అమెరికా ఆర్థికస్థితి

వాషింగ్టన్, అక్టోబర్ 3: ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమ పాదంలో అమెరికా ప్రభుత్వానికి 261,48,86,000 డాలర్లలోటు ఏర్పడినట్లూ, శాంతి సమయంలో ఇంతలోటు ఎన్నడూ కనిపించనట్లూ ప్రభుత్వ బడ్జెటాధికారులు తెలియజేసింది.

ఈ తరవ వ్యయంలో రక్షణ వ్యయం ప్రధానస్థానం వహిస్తున్నది. కిందటి సం॥ మొదటిపాదంలో దీని కింద 359,40,00,000 డాలర్లుఖర్చు కాగా, ఈ పాదంలో 928,20 00,000 డాలర్లు ఖర్చు అయింది కిందటి సం॥ మొదటిపాదం నాటికి, కొరియా యుద్ధం ప్రారంభించి 3 నెలలు దాటేనప్పటికి 968,47,044 డాలర్ల మిగులు కనిపించింది.

త్రిపురసంస్థానకొండజాతి వారితో పాకిస్థానీల మచ్చిక

పార్లమెంటులో ఎన్.జి. అయ్యంగారి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 3: పాకిస్థాన్‌లోని కొన్నివర్గాలు త్రిపురాలోని కొండజాతి ప్రజలతో సంపర్కం పెంచుకొని వారిని అచ్చిక బుచ్చికాలతో మచ్చికచేసుకొని తమవైపుకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వచ్చినమాట నిజమేనని సంస్థానాలమంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు రత్నస్వామిగారి ఒక ప్రశ్నకు సమాధానంగా పల్లడించారు.

ప్రభుత్వం తన జాగ్రత్త మీద వున్నదనీ, ఈ దేశద్రోహుల జాడలు తీసి వారి ఆటలు కట్టించడానికి గట్టి ప్రయత్నాలే చేస్తున్నామనీ, ఆయన వివరించారు. అనుమానాస్పదులైన పాకిస్థానీయులను అరెస్టు చేయడానికి గూఢచారులను నియమించడమైనది. అనిన్నీ ఆయన చెప్పారు.

భారత ప్రభుత్వం ఈ విషయమై పాకిస్థాన్ ప్రభుత్వానికి రాశారా అని ప్రశ్నించగా, ఇది చెదురుమాటుగా జరుగుతున్న చిన్న చిన్న సంఘటనలు అవడంచేత అట్టిది అనవసరమనీ పాకిస్థాన్‌ను అర్థించనవసరం లేకుండానే పరిస్థితిని తాము అదుపులోకి తెచ్చుకోగలమనీ గోపాలస్వామి అయ్యంగారు జవాబిచ్చారు.

'రాయలసీమ ఆంధ్రరాష్ట్రంలో చేరడమే శ్రేయస్కరం'

ఆర్. బి. రామకృష్ణరాజుగారి అభిప్రాయం: రాజధాని విషయమే తేలాలని ప్రసంగం

మద్రాసు, అక్టోబరు 3: కానవసరగానూ, మంత్రి వర్గంలోనూ, ప్రాజెక్టులలోనూ ఇప్పటి కలగాపులగం రాష్ట్రంలోకన్న ఆంధ్ర రాష్ట్రంలో రాయలసీమకు ఏ విధంగా చూచినా శ్రేయస్కరంగానే ఉంటుంది. అయితే భాషా రాష్ట్రాలు కావాలనే వారు ఒక్క భాష నేగాక, పరిపాలనా సౌలభ్యాన్ని గుర్తించి, ఆంధ్రులకు రాజధానిగాఉండే నగరం లేదు. గనుక మద్రాసు ఉత్తరభాగంలో రాజధానిని పెట్టుకోనిమ్మని కోరారు. ఒరిస్సా రాష్ట్రాన్ని నిర్మించినప్పుడు బరంపురంలో ఆంధ్రులసంఖ్య అధికంగా ఉన్నా, ఒరియా వారికి అంతకన్న పేరుగల నగరం ఏమీలేని కారణంగా బరంపురాన్ని ఒరిస్సా రాష్ట్రంలో చేర్చినట్లు, ఆంధ్రులకు పేరు గల నగరంలేదు గనుక ఆంధ్ర రాజధాని మద్రాసులోనే ఉండేట్లు భారత ప్రభుత్వం అంగీకరించాలి. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిపోయి, మద్రాసు ఒకసారి తమిళ రాష్ట్రంలో కలసిపోయినప్పుడు మూడేళ్లలోగా మద్రాసు భవిష్యత్తు తేలాలనేవాదం నిరర్థకం. ప్రయోజనంలేనిది. అనిమద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షులు ఆర్. బి. రామకృష్ణం రాజాగారు నిన్న రాత్రి సొందర్య మహలులో మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడ జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు. చిత్తూరు నాగయ్యగారి ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

రామకృష్ణం రాజాగారు ఇల్లా చెప్పారు:- "ఆంధ్రరాష్ట్రం కావాలనే విషయంలో ఇప్పుడు భేదాభిప్రాయంలేదు. ఏ విధంగా కావాలన్న దానిపైనే భిన్నాభిప్రాయములుఉన్నాయి. మనభాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలంటున్నాం. మద్రాసుంటే భాష ఒక్కటే ప్రధానం గాదు. పరిపాలనా సౌకర్యాన్ని కూడా గమనించాలి. మద్రాసును కూర్చి పంచాయతీ జరిపినా, ప్రజాభిప్రాయాన్ని స్వీకరించిన మనకు రాదు. గనుక వదలుకుందామంటే ప్రయోజనంలేదు. పరిధుల్లో ప్రాంతాల్లో 100కి 100 అరవవాళ్ళు అందరు నూటికినూరు తెనుగువారూ ఉండరు. తెనుగు భాష విశేషంగా మాట్లాడేవారు ఉండే ప్రాంతమేగాక, పరిపాలనా సౌలభ్యానికి అనువైన ప్రాంతంకూడా అందులో చేర్చాలి. మద్రాసును తెనుగు రాజు బ్రిటిషువార్లకు ధారాదత్తం చేశాడు గనుక మనకు కావాలంటే మేము అధికంగా ఇప్పుడు ఉన్నాం గనుక మాకిచ్చేయ్యమని తమిళులు అంటున్నారు. ఆంధ్రరాష్ట్ర తరిపబడ్డ జరుపుకోవడానికి ఇంతకన్న తగినపట్టణం లేదుగనుక మద్రాసులో ఉత్తర భాగం ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిన కోరాలి. అంతేగాక తడనుంచి మద్రాసువరకూ ఉన్న చెంగల్పట్టు జిల్లాలోని మధ్యనుక్కనుగూడా ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలి.

'మద్రాసు ఏ ఒక్కరిసొత్తూ గాదు. ఏ ఒక్కరివల్ల పెరగలేదు. అందరివల్ల వృద్ధిలోకి వచ్చింది. మనకు వారికీ సరిసమానమైన అధికారం ఉండే పట్టణంగా నడవలవచ్చు. అరవవాళ్లకు మధుర, కోయంబత్తూరు, సేలం మున్నగు పట్టణాలు ఎన్నో ఉన్నాయి. అల్లాంటివి ఆంధ్రలో ఒక్కటిసూడా లేదు. ఇప్పుడు మనకు రాష్ట్రంవస్తే రాజధాని ఎక్కడ పెట్టుకుంటాం. మద్రాసు ప్రధానమంత్రి చేసిన పొరబాట్లు రాజాగారు మద్రాసులో కూంచిడి ఉత్తరభాగం ఆంధ్ర ప్రాంతంలో చేర్చాలని చేసిన ప్రతిపాదన, మంచి దూరదృష్టితోను, రాజకీయ చతురతతోను చేసిన ప్రతిపాదన. ఆంధ్ర ప్రాంతంలో చేర్చిన ప్రాంతాల్లోఉండే తమిళుల, సంస్కృతి, భాషను మున్నగు వాటిని మనం రక్షించగలం. ఆంధ్ర రాష్ట్రం ఇప్పుడే ఇమ్మంటే మద్రాసును తమిళులు లాగుకోవడానికి ఇదే సమయం. మనలో అందరిదీ తలో దారిగావుంది. కొందరు మద్రాసు అంతా కావాలంటారు. కొందరు ప్రత్యేక రాష్ట్రం కావాలంటారు. మరికొందరు ఇవాళే మద్రాసును తిలోదకాలు వదులుదాం అంటారు. స్వామి సీతారాం మళ్లీ నిరశనవ్రతం చేస్తామంటున్నారు. ఎవరిమీదనో చిత్తూరు వాళ్లం రాయలసీమ వాళ్లం మద్రాసు కావాలంటున్నాము. ప్రకాశం, సాంబమూర్తి మద్రాసు మాదే మాదే నని శాయకత్రయ నివేదికనంగీకరించి మద్రాసు లేకుండా రాష్ట్రానికి అంగీకరించారు. బళ్లారి, మద్రాసు, బరంపురం పోతే ఏం. 13 జిల్లాలతో బ్రహ్మాండమైన రాష్ట్రం వస్తోందని పట్టాభిగారు అన్నారు. మదరాసు ప్రత్యేక రాష్ట్రం అయితే ఆ జిల్లాలు జిల్లాలో ఆట ఆడకూడా? మద్రాసు మనకు కావాలంటే ఇవాళ రాష్ట్రం కావాలని అనకూడదు. కొందరు తమిళ సోదరులు మద్రాసులో సగభాగం మనకు ఇవ్వడానికి అక్షేపణ లేదంటున్నారు. నెమ్మదిమీద, రాయబారాలతో ఇది తేలవలసిన విషయం. మూడేళ్ల తర్వాత మద్రాసు భవిష్యత్తు తేలాలంటే అది జరిగేమాట కాదు. మనకు మద్రాసు కావాలి. రాయలసీమ అభిప్రాయాన్ని మన్నించాలి. మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం మనకవ

గంటల పంచాంగం

ఖర సం॥ ఆశ్వయుజ శు॥ తదిగి
1951 సం॥ అక్టోబరు 4 గురువారం
శు॥ తదిగి రా 1-11 విశాఖ రా 9-20
వర్జ్యం రా 1-6 ల 2-37 వ.
శుభసంవత్సరం అక్టోబరు 5 శుక్రవారం
శుభసంవత్సరం రా 11-1 అనూ రా 7-56
వర్జ్యం రా 1-11 ల 2-41 వ.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మించకుండిన కరవును, తుడిచిపుచ్చ మనుషులకు గల శక్తి కారణమగు కరవుదశనుగా కలిగిన కరవుదశనుగా కరవుదశనుగా కరవుదశనుగా

డక్ బాక్

వాటర్ ప్రూఫులు

జాకెట్ ప్రూఫ్ కాన్వాసు, పాలిషులు, రబ్బర్ గుర్రం, రబ్బర్ పీటింగు, వేడి నీళ్ల సంచులు, మంచుగడ్డ సంచులు, గాలి పరుపులు, గాలి దిండ్లు, గాలి తుమ్మెదలు, బనియన్లు, గం బూట్లు, ఓవర్ షూస్ వగైరా దొరకును.

మా స్వస్థాన కృతులు,

బెంగాల్ వాటర్ ప్రూఫ్ కంపెనీ - కలకత్తా - బొంబాయి.

హెడ్డాఫీసు: 32, లిండ్సే రోడ్డు, కలకత్తా

దక్షిణ ఇండియాకు స్టేజుకు ప్రతినిధులు: మెరియంటల్ కమర్షియల్ కార్పొరేషన్, 44, బందరువీధి, మద్రాసు-1.

ప్రకటన

పేటెంట్లకు, డిజైన్లకు, ట్రేడ్ మార్కులకు, రిజిస్ట్రేషన్ వగైరాలకు మమ్మల్ని సంప్రదించండి.

THE ACME TRADING Co., Chandni Chowk, Delhi-6.

కావలెను

అనేక రకముల గొప్ప తరగతి వార్నిష్ చేసిన క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించటానికి ఏజంట్లు: కావలెను. దరఖాస్తుదారులు అర్హతి గలవారై యుండవలెను. కాంటిన్సుగా డిపాజిట్టు అవసరము. National Calendar Mfg. Co., Howrah.



మీకు అవసరమగు వెలుతురుకై శ్రేష్టమయిన దాని మీదనే

ఆధారపడుము

EVEREADY

TRADE-MARK

ఏవరెడీ—చిరకాలము మన్నికగల బ్యాటరీలు మరియు బ్యాటరీ లైట్లు



న్యూసన్ కార్బన్ తయారీకలు.

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు ఆ రోజు కా రోజు మృత్యువుకు అన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ గుణము వున్నంతకాలంమాత్రం చక్కెర తక్కువితంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రంయటుల పెడలటమే, దురద మొదలైనవి. తత్వ్యాధి ముదిరితే రాచపుండు, తరుపులు, కంటి ఘోర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ధారమ్ అదునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకవేలమంది మృత్యు ముఖంనుండి బయటపడ్డారు. దీన్నివాటితే రెండవ లేకమూడవ రోజునుండే, మూత్రంలో చక్కెరతగ్గించి అత్యధిక మూత్రం గూడ నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకుబాగా తేలికయిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. ఇంగ్లీషులో విపరములు గలకరపత్రాలు కి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

60 విళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A.P.)

కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ

అహారధాన్యాల ధరలు పెంచాలని తీర్మానం

విజయవాడ, అక్టోబరు 1: పశ్చిమ కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ కార్యకర్తలు, అభిమానులు యీ 29 న అఖిలభారత కృషికార్లోక్ పార్టీ కార్యదర్శి పి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతన యీపట సమావేశమైనారు.

రాబోవు ఎన్నికల దృష్ట్యా పశ్చిమ కృష్ణా, తూర్పు కృష్ణాజిల్లాల రైతుకూలీ ప్రజాపార్టీలను, యికమీదట ఒక జిల్లా సంఘముగా - కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీగా వ్యవహరించుటకు అధికారిస్తు, యీ విధంగా తూర్పు కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ వారుగూడా తీర్మానించిన మీదట, ఆ తీర్మానమును, ఆ రాష్ట్రపార్టీ ఆమోదించినమీదట, యీ ఉభయజిల్లా పార్టీలు ఏకమై ఒకజిల్లాపార్టీగా వ్యవహరించాలని తీర్మానించారు.

పశ్చిమ కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ కార్యవర్గమునకు కార్యదర్శులుగా అడుసుమిల్లి సూర్యనారాయణ, గాపరవేని జగన్నాథరావు, లింగం వేని, పెదపాటుంబరావు కొలాకుల వెంకటేశ్వర్లుగారలు, కోశాధికారిగా బొబ్బా వాసుదేవప్రసాదరావుగారు, సభ్యులుగా కర్నాటక అప్పయ్య, సంకర సత్యనారాయణ, పాలడుగు లక్ష్మయ్య, ముళ్ళపాటి రామనాథం, కందుల గోపాలకృష్ణయ్య. మాదల అంజయ్యగారలు ఎన్నికైనారు. 30 మంది సభ్యులతో జనరల్ కౌన్సిలు యేర్పాటు చేయబడింది.

ధాన్యం బస్తా 22 రు లు జొన్నలు బస్తా 35 రు లు చొ॥ ధర నిర్ణయించాలని, వేరుశెనగపై ఎగుమతి పన్ను విధించరాదని కేంద్రప్రభుత్వానికి శిఫార్సు చేయాలని, మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ముడిమేరు స్కీము విషయంలో మద్రాసు ప్రభుత్వము, రైతుల అందోళనను, ఇంజనీర్ల సలహాను ప్రభుత్వం గమనించకపోవుట కోదనియమని యీ స్కీమును, వెంటనే మంజూరు చేయాలని మద్రాసు ప్రభుత్వాన్ని పులిచింతల ప్రాజెక్టు నిర్మాణమునకు పూనుకోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని ప్లానింగు కమిషన్ వారిని కోరుతూ తీర్మానించారు.

నెల్లూరు ఇంపీరియల్ బ్యాంకిలో ఒక వ్యక్తివద్ద ద్రవ్యాపహరణ

నెల్లూరు, అక్టోబరు 1: స్థానిక ఇంపీరియల్ బ్యాంకిలో ఒక వ్యక్తి 7648 రూ. లను తీసుకొని ఎంచుకొనుచుండగా 22,14 పం॥రాల సమయమున యువకుడొకడు వచ్చి, "నీ చొక్కాకు ఏదో అంటుకొన్నది చూచుకో" అని అతనికి చెప్పినట్లు అవ్యక్తి, చొక్కాను శుభ్రపరుచుకొనుటకు పళ్ళిపట్టెపై తేలుగా డబ్బు మూయమైనట్లు తెలియవచ్చినది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

గ్రామాలకు రేడియోసౌకర్యాలు

రామచంద్రపురం, తిరుచినాపల్లి, తూర్పు గోదావరి, ఉత్తరార్కాడు జిల్లాలలో 9 గ్రామాలందు రేడియో సెట్లు స్థాపించుటవల్ల రాష్ట్రం మొత్తం మీదకల యిట్టి రేడియోసెట్ల సంఖ్య 1696 అయింది.

వ. గోదావరిజిల్లా శాంతిసభ

ఏలూరు, అక్టోబరు 1: పశ్చిమ గోదావరిజిల్లా శాంతి కన్వెన్షన్ యీ నెల 18,14 వ తేదీలలో ఏలూరు కేపిటల్ హోలులో జరుగుతుంది.

శాంతిని ప్రబోధించే నాటికలు బుర్రకథలు, గేయాలు, విచిత్రవేషాల పోటీలు జరుగుతాయనీ జిల్లాలోని అన్ని వైష్ణవిక దళాలు పాల్గొనవలసినదని కార్యదర్శి వీరాస్వామిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కన్యకా పరమేశ్వరి దేవస్థానం

అక్టోబరు నాల్గో తేదీన దేవస్థానం దసరా ఉత్సవాల సందర్భాన రాత్రి 8½ గంటలకు శ్రీమతి రాజం పరస్వతి గారి కచేరి జరుగుతుంది.

నిడదవోలు తాలూకా రైతుసమితి సర్వసభ్య సమావేశం,

యీ నెల 7 వ తేదీ సాయంత్రం చల్లపల్లి సినిమా హాలులో జరుగునని అధ్యక్షులు వేములపల్లి రాఘవయ్యగారు తెలుపుతున్నారు.

నిడదవోలు తాలూకా ప్రజాపార్టీ సమావేశం యీ నెల 7 వ తేదీ మధ్యాహ్నం చల్లపల్లి సినిమా హాలులో జరుగునని కార్యదర్శి గొర్రెపాటి దయాకరరావు గారు తెలుపుతున్నారు.

మద్రాసుపార్వర్డుబ్లాక్ మహాసభ

మదరాసు ఫార్వర్డుబ్లాక్ మహాసభ కాన్పేడ్ ఆర్. ఎ. రాయిశర్ గారి అధ్యక్షతన యీ నెల 9 వ తేదిని వాల్టాక్సరోడ్డులోని బాల్టాక్స్ థియేటరులో ఉదయం 7-30 నుండి సా॥ 6 గం॥ వరకు జరుగుతుంది. శ్రీ జి. రాజమన్నారు గారు పతాకోత్సవం జరుపుతారు. శ్రీయుతులు ముత్తు రామలింగం తేవర్ గారు ప్రారంభోత్సవం జరుపుతారు.

మోహన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

మదరాసు, అక్టోబరు 2: గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రాయుడుగారు తెనాలిలోని మోహన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వెంకట్రామయ్య అండ్ కంపెనీలోని డైరెక్టరు పదవికి రాజీనామా ఇచ్చారు.

నగరంలో గాంధీపోస్టు కార్డుల అమ్మకం

మదరాసు, అక్టోబరు 2: గాంధీ జన్మదినోత్సవ సందర్భమున నేడు మదరాసు నగరంలో జనరలు పోస్టాఫీసు, తదితర బ్రాంచి ఆఫీసులలో గాంధీ చిత్రాలుగల పోస్టుకార్డులు అమ్మబడినవి. ఈ కార్డులు నాలుగు రకాలు. రెండు రకాలు నిండు పైజామాలో గాంధీజీ చిత్రపటాలు కలిగి యున్నాయి. ఒకదానియందు గాంధీజీ కాట్నం పడికి చిత్రము, మరొకదానిలో నడుముమీదకు గాంధీబొమ్మ కలదు. మరి రెండు రకాలు నగం పైజామా. ఇందులో నొక దానియందు గాంధీజీ కమ్రర్భాతోను యింకో దానిలో మనుమనితోను యుండే చిత్రాలున్నాయి.

నగరానికి యీ కార్డులు మొత్తం మీద రూ 720 విలువకలవి సప్లయి అయినవి. వీటిలో రూ 275 విలువగల కార్డులు జి. పి. ఓ. లో అమ్మటానికి ఉంచుకొని తితిమ్మా కార్డులు యితర తపాలాఫీసులలో అమ్మకానికి పంచారు. కార్డు 1½ వెల 0-1-6 అయి యున్నది. మహాత్ముని కార్డులు కొనటానికి ప్రజలు విశేషంగా విరగబడి వస్తున్నారు. వేపేరి తపాలాఫీసులో కార్డులు అతిత్వరలో చెల్లి పోయాయి.

రాష్ట్రవార్తలు

కంతేరు

ఈ గ్రామ పాఠశాలలకు విరాళ మొసంగిన స్వర్గీయ శ్రీ దాలిపర్తి రామచంద్రుడుగారి 17 వ స్మారక దినోత్సవము యీ 22 వ యీ గ్రామ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ అజ్జబరపు వీరన్న గారి అధ్యక్షతన బోర్డు ప్రాథమిక పాఠశాలలో జరుపబడింది. బాలికల ప్రార్థనానంతరము గంగిని పట్టాభి నారాయణగారు, కొత్తపాల బుచ్చిరాజుగారు, తూటా అప్పారావుగారు, కొలంతిపు రామకృష్ణారావు గారు రామచంద్రుడుగారి సుగుణగాథలను ప్రశంసించారు. మిడిల్ స్కూలు ఉపాధ్యాయిని శ్రీమతి వి. కమలమ్మగారి పాటకచ్చేరీ జరిగింది. బాల బాలికలకు పలకలు, పుస్తకములు, మిఠాయి పంచిపెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొట్ర కామేశ్వరశాస్త్రి గారి అభినందనములతో సభముగిసింది.

తేలప్రోలు

కృష్ణాజిల్లా హిందూ కుష్ఠనివారణ సంఘం కేసరపల్లి బ్రాంచి సహాయార్థంగా గత నెల 15 తేదీన కృష్ణాజిల్లా కలెక్టరుగారి సమక్షమున తేలప్రోలు గ్రామంలో రాజమహేంద్రవరము శ్రీ రాఘవకళాసమితివారి "పరివర్తన" అను నాటకము ప్రదర్శింపబడింది. సంఘ సెక్రటరీ గారైన డాక్టరు పి. యల్. రాయుడు యమ్. బి. బి. యస్ గారున్నూ, నూపీడు పబ్లికలెక్టరు గారున్నూ కలిసి 15 వేల రూపాయల వరకు వసూలు చేయగలిగారు.

గుంటూరు

అన్నం రాజు నీలాపతిరావుగారి అధ్యక్షతనను గత 28 వ జరిగిన హిందూ కాలేజ కమిటీ సమావేశంలో కార్యదర్శిగా అక్కిన ప్రకడ లక్ష్మీనారాయణ రావుగారు ఎన్నికైనారు.

గుంటూరు వైద్యకళాశాల విద్యార్థి సంఘ ప్రథమ సమావేశం గత 28 వ ప్రిన్సిపాల్ డా॥ మిసెస్ కళా కె. నీరిగారి అధ్యక్షతను జరిగింది. జిల్లా కలెక్టరు పి. పి. బి. వైద్యనాథన్ గారు ప్రారంభోపన్యాస మిచ్చారు. 'ప్రగతి' అనే తెలుగునాటికను 'మాన్ డాక్టర్' అనే యింగ్లీషునాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. క్రిస్టీ, పరోజనీగార్లకు బహుమతులు యిచ్చారు. కార్యదర్శి ఆర్. ఎస్. ఎస్. రెడ్డి గారి వందనాలతో సభముగిసింది. (స్వ. వి.)

గద్వాల

గతనెల 22వ తేదీరాత్రి 8 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తు గద్వాల శాఖ పక్షమున గద్వాల యువకవి సమ్మేళన సమావేశము శ్రీ కృష్ణ మందిరమున జరిగినది. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. సూరిరెడ్డిగారు అధ్యక్షతన వహించారు. పాఠశాల ప్రధానాంధ్రోపాధ్యాయులు, ఉర్దూ మౌల్వీగారు, ఆంధ్ర సారస్వత పరిషత్తు పక్షమున శ్రీ శిరోమణి పండ్యాల అనంత రాఘవాచార్యులు, శ్రీ జయతీర్థాచార్యులు, శిరోమణి కొట్టిముక్కల కృష్ణమూర్తి గారలు పాల్గొన్నారు.

ఉర్దూ మౌల్వీగారు తాము వ్రాసిన ఏకశ్వరోపాసన, భక్తవరుని యొదుట మూపుని స్థానమున్న విషయములపై రూబాయీలు చదివారు. శ్రీశ్రీ గాజేపల్లి పీరకాళుకళాశాస్త్రిగారిఖండకావ్య పఠనంతో కవితాగోష్ఠి ముగిసింది.

అధ్యక్షులు కాలానుగుణ్యత కవుల రచనలలో జాపంతటజే వస్తున్నదన్నారు. మరుగునపడ్డ పాపితీకళోద్ధారణకు పూనిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు కృతజ్ఞత తెలిపి యువకులు పరిషత్ సహాయమున యింతైనా ముందుకు రావచ్చునని చెప్పారు. కార్యదర్శి అభినందనంతో సమావేశం ముగిసింది. (స్వ. వి.)

రాష్ట్రశాంతి మహాసభ

విజయవాడ, సెప్టెంబరు 29: ఆంధ్రరాష్ట్ర శాంతిమహాసభ విజయవాడలో అక్టోబరు 19,20,21 తేదీలలో జరుగుతుందని, శాంతి కార్యకర్తలు తమ విరాళాలను పంపి సహకరించాలని, కార్యవర్గులు వై. శాలాకోటయ్య, పి. వి. రాఘవయ్యగారలు విజ్ఞప్తిచేస్తున్నారు. (స్వ. వి.)

బసవరాజు, పూల్చంద్ గారల రాజీనామాలు

హైద్రాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు విందూగారి ప్రకటన

సికింద్రాబాదు, అక్టోబరు 2: హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నుండి యిద్దరు మంత్రులు రాజీనామా చేయుటాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు డి. జి. విందూగారు దిగువ విధంగా అన్నారు.

"ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కాత్కాలిక సంఘమై వున్న కారణం చేతనూ, ఇందుగల సభ్యులు ఎన్నికైనవారు కాక, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడిచే నియమితులైన కారణంచేతనూ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని పునర్నిర్మించే అధికారం నాకులేదు. నిబంధనావళి ప్రకారం పిరి రాజీనామాలను అంగీకరించవలసింది అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు కాని, నేను కాదు."

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం పునర్నిర్మితి మాత్రుందని మీరు భావిస్తున్నారా! అన్నదానికి సమాధానం చెప్తూ అసలు ఆ ప్రశ్నే లేదనీ, కాకపోయినా ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని పునర్నిర్మించగల వారు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడే నని విందూగారు అన్నారు.

కల్వకుర్తిలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం

వర్తకులకు విన్నపము

కల్వకుర్తిలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణమునకు బలమైనపథము సమకూర్చుటలో తోడ్పడవలసిందిగా కల్వకుర్తి వర్తకుల నుద్దేశించి, వర్తక సంఘమువారు ఒకవిజ్ఞప్తిచేశారు. ప్రతి వర్తకుడు తమ కొట్టులో, అంజనేయ స్వామిపేర ఒక ధర్మగల్లాపెట్టి, ఆ గల్లాలో ప్రతి గోనె తిప్పకుండా 0-1-0 చొప్పున వసూలు, ఎవరేని కొట్టులో 100/-ల వ్యాపారము, యిచ్చినా, లేక తీసుకొన్నా, అవర్తకునివద్దనుంచి 0-4-0 ఆ గల్లాలో వేయించవలెనని యీ విజ్ఞప్తిలో సూచించారు.

వర్తక సంఘం నుంచి జమఅయిన ద్రవ్యం మొత్తము శ్రీ అంజనేయుల ఆలయనిర్మాణమునకు సమర్పింపబడునని, వర్తక సంఘంవారు వాగ్దానం చేస్తున్నారు.

స్వామి సీతారాం కు నెహ్రూ లేఖ

సెప్టెంబరు 26 వ స్వామి సీతారాం వ్రాసిన లేఖకు ప్రధానమంత్రి నెహ్రూ 29 వ సమాధానం పంపారు. అది స్వామీజీకి అక్టోబరు 2 వ అందింది. ఆ లేదీ పత్రికలలోనే మేము లేఖ పూర్తిపాఠాన్ని ప్రచురించాం.

ఆ లేఖ నేడు (8 వ తేది పత్రికలకు విడుదల చేయబడింది.

నెహ్రూ లేఖపై తమఅభిప్రాయము తెలుపుటకు స్వామీజీ నిరాకరించారు. ఇకముందు కర్తవ్యాన్ని నిర్ణయించే ముందుగాని నెహ్రూలేఖ దృష్ట్యా ఆచార్య వినోబాభావే పలహోలాసం స్వామీజీ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేరళ కాంగ్రెస్ నాయకులకు నెహ్రూ ఆహ్వానం!

క్విలన్, అక్టోబరు 1: కాంగ్రెసు అధ్యక్షులు పండిత నెహ్రూగారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేశవమేనన్, శ్రీ టి. ఎమ్. వర్గీస్, శ్రీ. పి. కుంజిరామన్ నాయరుగారలు రేపు రైలులో ఢిల్లీకి బయలు దేరివెళ్లుతున్నారు. ముఖ్యమంత్రి శ్రీ కేశవన్, కేరళలో డెమొక్రాటిక్ కాంగ్రెస్ నాయకుడు కంకర్ గారలుగూడ అక్టోబరు 6 వ తేదీ నాటికి ఢిల్లీ చేరుతారు. కేరళలో కాంగ్రెస్ వారికిని, కాంగ్రెసునుండి విడిపోయి డెమొక్రాటిక్ కాంగ్రెస్‌ను యేర్పరిచినవారికిని ఐక్యం కుదిర్చ ఉద్దేశ్యంతో నెహ్రూగారు వీరిని ఆహ్వానించారు. వచ్చే ఎన్నికలకు సంబంధించిన విషయాలనుగూడ కేరళ నాయకులు పండిత నెహ్రూగారితో చర్చించవచ్చును.

కదిరి తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలు

కదిరి, అక్టోబరు 1: మొన్నటిదినం జరిగిన ఈ తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో యీ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

ఈ కార్యవర్గమునకు అధ్యక్షుడు కోటు వెంకటరామయ్య గుప్త, ఉపాధ్యక్షుడు కె. యస్. ఆచార్య, కార్యదర్శి ఎ. వి. రమణప్ప, సహాయ కార్యదర్శి యస్. శ్యామసుందర్, కోశాధికారి యస్. వెంకటరెడ్డిగారలు. వీరుగాక మరి 9 మందిని కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

10 వ తేదీ తాడిపత్రి విద్యుత్ కేంద్ర ప్రారంభం

తాడిపత్రి, సెప్టెంబరు 27: ఇక్కడ స్థానికమైన విద్యుత్ సరఫరా కేంద్రమునకు పబ్లికు పనుల మంత్రి భక్తవత్సలంగారు అక్టోబరు 10 వ ప్రారంభోత్సవం చేయనున్నారు. అదేరోజున వీధిదీపాలమీటను ఆర్థికమంత్రి చెజవాడి గోపాలరెడ్డిగారు పొక్కుతారు.

గాంధి జయంతి

నగరంలో ఉత్సవాలు

మదరాసు, అక్టోబరు 2: నగరంలో గాంధీజయంత్యుత్సవాలు నేటి ఉదయంనుండి సూత్రియజ్ఞాలు, పతాకోత్సవాలు బహిరంగ సభలతో ప్రారంభమయ్యాయి.

మైలాపూర్‌లో ఆంధ్రమహిళా సభవారు జరిపిన ఉత్సవానికి శ్రీ కొంతి రామమూర్తిగారు అధ్యక్షత వహించారు. ఉత్సవం సూత్రియజ్ఞంతో ప్రారంభమైంది.

శ్రీ యస్. వి. రామమూర్తిగారు మాట్లాడుతూ గాంధీగారివల్ల దేశానికి ప్రపంచ రాజ్యాల్లో ప్రతిష్ఠ, ఒక స్థానము లభించిందన్నారు. మహాత్ముడు బుద్ధుడు, శంకరుడులాంటి మహాపురుషుల్లో ఒకరు. వారికలెగాక మహాత్ముడు తన తరువాత పెద్ద శిష్యబృందాన్ని ఏర్పరచి వెళ్లారు. ఆచార్య వినోబాభావే, స్వామి సీతారాం ఆ కోవకు చెందినవారేనని అన్నారు.

శ్రీ పందిరి మల్లికార్జున రావు, శ్రీమతులు శారద సత్యవతిగారు గాంధీగారి జీవిత విశేషాలుగూర్చి మాట్లాడారు. శ్రీమతి. ఎ. సి. కృష్ణారావుగారి అభినందనలతో కార్యక్రమం ముగిసింది.

నైజాం యం. బి. ఎ. పైలుపూర్ శాఖలో జరిగిన ఉత్సవానికి రిపిన్యూ మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు అధ్యక్షతన వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వి. టి. రంగస్వామి అయ్యంగార్ జన్మదినోత్సవ ప్రసంగంలో గాంధీగారు ప్రపక్షపాతి ప్రతికి ప్రపక్షపాతి దేహాంతం చేశారన్నారు. దేశంలోని స్థానావ్యవస్థలను తుష్టిగా జీవిస్తూ పుష్టిగా వుండాలని పరిపాలనలో వారి మాట చెల్లుబడికావాలని మహాత్ముడు ఆశించారు. వారి ఆశయం పండిట్ నెహ్రూ హయాంలో సిద్ధించగలదన్నారు.

శ్రీ సీతారామరెడ్డిగారు ప్రసంగిస్తూ గాంధీగారు పల్లె ఆహింసల సంస్థాపనకు యాజకత్వం కృషి చేశారని వారి అడుగుజాడల్లో నడవటం ప్రతియొక్కరి విధియని అన్నారు. శ్రీ కె. పంచకొమన్ గారు అభినందనలు తెలిపారు.

గాంధీజయంతి సందర్భమున సుదరాసు జిల్లా కాంగ్రెసుయాజమాన్యమున "కాంగ్రెసు గ్రౌండ్సులో" పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ కె. వెంకటస్వామినాయుడుగారు అధ్యక్షతవహించారు. శ్రీ టి. చంగల్రాయుడు, అన్నామలైపిళ్లై, పి. శివజ్ఞానగ్రామణి, కె. యస్. ఏకాంబరం, హమీద్ ఖాన్ మాట్లాడారు.

మైలాపూర్‌లోని శ్రీనివాస గాంధి నిలయంలో శ్రీమతిపట్టిఅమ్మాళ్ అమ్మ అధ్యక్షతన గాంధీజయంత్యుత్సవం జరిగింది. శ్రీమతి గృహప్రియ గాంధిగారి సిద్ధాంతాలు గూర్చి ప్రసంగించారు. శ్రీమతి వసుమతి రామచంద్రన్ అభినందనలు తెలిపారు.

మైలాపూర్ అశోకాడమీవారు గాంధీ జయంతి సందర్భమున రేపు తేహాల్లో బహిరంగ సభజరిపారు. ఈ సందర్భమున న్యాయమంత్రి శ్రీ మూథవమీనన్ గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సభకు న్యాయమూర్తి శ్రీ చింతలుంట రాఘవరావుగారు అధ్యక్షతవహించారు. ప్రార్థనానంతరం ఆర్. గంగాధరన్ హ్యాగతి మిచ్చారు. పడుకపోటీలో గెలుపొందిన డి. గోపాలకృష్ణన్, డి. నాగలక్ష్మీగార్లకు శ్రీ మూథవమీనన్ డా॥ యం. యస్. రామచంద్రన్, శ్రీ పన్నాలాల్ బహూకరించిన పతకాలను బహూకరించారు. శ్రీ మూథవమీనన్ ప్రసంగిస్తూ కాంగ్రెసు రాజకీయ సంస్థఅగుటవలన కొలానుగుణంగా కార్యక్రమం మంధాలనుమార్చుకోవలసి వుంటుందనియు, కాంగ్రెసు గాంధీ విధానములను అనుసరించినా, అనుసరించకపోయినా ప్రతి యొక్కరూ గాంధీగారి అడుగుజాడల్లో నడచిన చాలునన్నారు.

శ్రీ కళా వెంకటరావుగారిని మంత్రిగా నియమించుటగూర్చిన విమర్శకు సమాధానంగా ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షుని అనుమతితో ఎవరినైనా మంత్రివర్గంలో చేర్చుకోవచ్చనీ నెహ్రూగారి అమోదంతోనే కాళిని మంత్రిగా తీసుకున్నారని చెప్పారు. ఈ సమయంలో ఒకరితప్పులు ఒకరు ఎన్నుకోకుండా ఏవైనా పరస్పర విరుద్ధాలుంటేవానిని సమన్వయం చేయుటకు కృషిచేయాలన్నారు.

అమెరికన్ సమాచారశాఖకు చెందిన ఫ్లాస్లీ ఆర్. చార్ట్రాండ్ మాట్లాడుతూ గాంధీగారు భారత జాతీయకవిగా ప్రపంచనాయకుడన్నారు. అమెరికావారి దృష్టిలో ఇండియా అంటే గాంధీగారేనన్నారు. శ్రీ ఎన్. యస్. మణిగారి అభినందనలతో కార్యక్రమం ముగిసింది.

హైద్రాబాదులో గాంధి జయంతి

రామానందతీర్థ ఉద్బోధ

"భారతదేశం తన వైదేశిక వ్యవహారాలలో గాంధీజీ బోధనలే ఆదర్శాలుగా పాటించి శాంతి మార్గాన్ని అవలంబించింది. ఇట్టి విధానాన్ని ఎవరెంతగా విమర్శించినా, ఐదేండ్ల రాజ్యాల అధికారం తెలియించుటం, పరాయిదేశాలపై దండెత్తటం అనేవి తమ శాంతిమార్గమా సమ్మతించకపోవని భారతదేశం ఋజువు పరచుకొన్నది. బలహీనులను రక్షించుటానికి, ధర్మం కోసం త్యాగం చేయుటానికి భారతదేశం ఎన్నటికీ వెనుదీయదు" అని స్వామి రామానందతీర్థ, గాంధీ జయంతి సందర్భంలో రాజాబహదూర్ గిరి కోటేశ్వర కళాయామందిలివారి యాజమాన్యాన జరిగిన సభలో, ఉద్ఘాటించారు హింసా విధానాలవల్ల కాళ్ళ శాంతి మార్గాలలోనే అర్థిక సమవర్తిని సమకూర్చాలని ప్రయత్నించి గాంధీజీ తమ అభ్యుదయ కర్తవ్యాన్ని చాటుకొన్నారని కూడా స్వామిజీ అన్నారు.

చార్ మీనారులోని జిల్లా సెషన్సు కోర్టులో హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామచంద్ర నాయక్ గారు గాంధీజీ రూపచిత్రాన్ని ఆవిష్కరించారు.

హైదరాబాదు జిల్లా కాంగ్రెసు సంఘ యాజమాన్యాన తిలక్ స్మారక మందిరములో రెవెన్యూశాఖ మంత్రి బూర్గుల రామకృష్ణరావుగారి అధ్యక్షతన గాంధి జయంతి వుత్సవాలు జరిగాయి.

"శాంతిలోకం విడిచిపోయిన వెంటనే తన బోధనలన్నీ వాటి విలువలను పోగొట్టుకొంటాయని భీతి గాంధీజీకి అవసరే వుండేది. కాబట్టి మనం ఏటేటా యీ జయంతులు జరుపుకోవటంతోమాత్రం సంతుష్టి చెంది వూరకుండక, ఆ మహాత్ముడు చెప్పినవాటిని ఆచరణలోనికి తెచ్చుకోవటానికి కృషి చేయాలి" అని సంస్థాన ముఖ్యమంత్రి ఎం. కె. వెల్లోడిగారు కస్తూరిబా ప్రసూతి గ్రామసేవాసంఘ యాజమాన్యాన జరిగిన సభలో అన్నారు. ఆ సంఘ స్వచ్ఛంద సైనికులు గ్రామపారిశుద్ధ్య కార్యక్రమంలో యింత్ర శ్రద్ధను కనుపరచాలని హెచ్చరించారు. (స్వ. వి.)

జార్జిరాజు ఆరోగ్యం

లండన్, అక్టోబరు 3: జార్జిరాజు గతరాత్రి సౌఖ్యంగా నిద్రపోయారనీ, ఆయన దేహస్థితి సంతృప్తికరంగా ఉన్నదనీ నేడు రాజభవన ప్రకటన వెల్లడించినది.

కాంగ్రెసు అభ్యర్థిత్వానికి దరఖాస్తులు

శాసనసభ్యత్వానికి రాయలసీమ వాసుల దరఖాస్తులు

విజయవాడ, సెప్టెంబరు 28: రాష్ట్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థిత్వాలకై ఆయాజిల్లాలనుండి దిగువ పేర్కొన్నవారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు దరఖాస్తులు పంపారు.

కర్నూలు జిల్లా

మార్కాపురం: కె. రామిరెడ్డి, ఎక్కిళ్ల రామయ్య, ఎ. పోమనుబందరం, పి. విశ్వనాథరావు, యం. కాశింబేగ్ గార్లు.

కంబం: పి. కోటయ్య నాయుడు, వి. సత్యనారాయణగుప్త, పి. రంగారెడ్డి, యస్. రామరెడ్డిగార్లు.

నంద్యాల: జి. వెంకటరెడ్డి, యం. సుబ్బారెడ్డి, గోపవరం రామిరెడ్డిగార్లు.

కోయిలకుంట్ల: యం. కె. శామ్యుయల్, వి. వి. సుబ్బారెడ్డిగార్లు.

డోన్: కె. కేశవాచారి, కె. వెంకటసెట్టి, వి. పి. కేశవరెడ్డి, యస్. వెంకటసుబ్బయ్య, డి. ఎ. మిర్జా, యం. ముద్దయ్యగార్లు.

నందికొట్కూరు: మద్దూరు సుబ్బారెడ్డి, యస్. వెంకటశేషయ్య, పి. వెంకటరెడ్డి, పి. వెంకటరెడ్డి, పి. వెంకటకృష్ణారెడ్డిగార్లు.

కర్నూలు: వారాయణ నాయుడు, విజయభాస్కరరెడ్డి, ఎ. రామకృష్ణారెడ్డి, పి. సీతారామరెడ్డి, యస్. శంకరరెడ్డి, యస్. సుబ్బయ్యగ

మలేరియా

మానవజాతి ఎదుటలో ఉన్న పీ యితర జబ్బు కన్నా మలేరియా ఎక్కువమంది మనుష్యులను బాధిస్తున్నది.

ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలు మలేరియా బారిన పడినవారు. వీరిలో కనీసం 30 లక్షల మంది మరణిస్తారు.

క్వినా!

గత 130 సంవత్సరాల మలేరియా చికిత్సకు క్వినా మహౌషధంగా ఉంది. రోజుకు 1 నుండి 1.3 గ్రాములు 15 (15 నుండి 20 క్వినాలు) క్వినా 5 నుండి 7 రోజులవరకు సేవిస్తే అది మలేరియా ఒక జాడీని నయం చేస్తుంది.

తిరిగి, తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం కావించుటకు క్వినిసైన్ 14 రోజులు సేవిస్తే ఉత్తమంగా పనిచేస్తుంది ఈ పాఠం ఇటీవల కర్నల్ హెన్రీ అర్నెట్ (1950) వారి నివేదికల నుండి సేకరించి వెయ్యబడింది.

E. 1



గ్లో లినిమెంట్

కీళ్లనొప్పి, తుంటి నొప్పి, వడగుమనొప్పి, వెణుకుకుట్టడగైరా ఈ దీనిని మర్దనచేస్తే వెంటనే నొప్పి తగ్గించును. ఇరవై సీసా రు. 1-4-0.

తయారుచేసినది:

విత్ఫ్రెడ్ పెరేరా లి.,

కెమిస్టులు,

కుంభకోణం.

అన్ని మందులషాపులలోను లభిస్తుంది

"బ్రాహ్మీ టేబ్లెట్సు"

కళ్ళ, మూగ, ముద్దమాట, హీనస్వరం, మూర్ఛ, పిచ్చితిరుగుడు, పెద్ది, విజ్ఞానము, తగ్గిన ఆరోగ్యములతగ్గి, జ్ఞాపకశక్తి, బుద్ధిబలమునొందగల విద్యార్థి, వర్తక, ఉద్యోగులకు అమృతోపమానమైనది. 80 టేబ్లెట్సు, పోస్టుఖర్చులతో రు 5-0-0. లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి

మనసారదందిని

ఎయువు, తెలువు, పనిమి, దురుకుగల పిల్ల కుమారులను అందించు సీసా 2/4. అనుపానమునకు రందిని అత్తరు సీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. ఇ. పి. అండ్ కంపెనీ, ఆయుర్వేద పరిశోధనము, పెరిదేపి. (నెల్లూరు జిల్లా)

అన్ని తత్తువ రకాలు 5 సం. ఖ్యాతిగల అలారం టైం పీస్ 4" డయల్ రు 18 సుపీరియర్ రు 20 రేడియం రు 22 పాకెట్ వాచ్ రు 10 సుపీరియర్ రు 14.

ప్రజాప్రాతినిధ్య చట్ట సవరణ బిల్లు

వోట్ల పెట్టెలు ధ్వంసమైతే మరొకసారి వోటింగు

ఢిల్లీ, అక్టోబరు 1: ప్రజాప్రాతినిధ్య చట్టములోని 58 సెక్షనును సవరణ చేయుటకై నేడొక సవరణ చట్టమును ఇండియా పార్లమెంటులో న్యాయ శాఖామంత్రి డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిరి. ఏ పోలింగు స్టేషనులో నైనను వోట్లు వేయబడిన పెట్టెలుధ్వంసమైన యెడలను, వదలు వోట్ల పెట్టెలలోని వోట్లకాగితాలు తారుమారుచేయబడిన యెడలను ఆ పోలింగుస్టేషనులో తిరిగి వోటింగు జరుగవలెను అని 58 సెక్షను సవరింపబడింది. ఒక్క బాలటు పెట్టె ఈ రీతిగా కంగారైనప్పటికీ ఆ పోలింగు స్టేషనులో తిరిగి ఎన్నిక జరుగవలెను. రాజ్యాంగచట్టంలోని రేవు సెక్యూలలో చెప్పబడిన అస్సాం రాష్ట్రం మన్యప్రాంతాలలోని కొండజాతులవారికి కావసభలలో ప్రాతినిధ్యం కల్పించుటకు తూ॥ ఈ చట్టంలో ఒక సవరణ చేయబడింది.

పత్రికల బిల్లు

సెలెక్టుకమిటీ నివేదికపై పార్లమెంటులో చర్చ

ఢిల్లీ, అక్టోబరు 1: నేడు ఇండియా పార్లమెంటులో పత్రికా ముద్రణ చట్టమును గూర్చి చర్చ జరిగింది. ఈ చట్టమును సెలెక్టు కమిటీ పరిశీలించి తమ నివేదికను పార్లమెంటుకు సమర్పించెను. సెలెక్టు కమిటీ నివేదికను అనుసరించి యీ బిల్లు నేడు చర్చింపబడింది.

ఈ బిల్లును ప్రజాభిప్రాయ నిర్ణయార్థమై ప్రచారము చేయవలయునని యిందు పరూ వేశములో దీనిని గూర్చిన చర్చను విరమించి వచ్చే పార్లమెంటు సమావేశానికి నిలిపియుంచ వలెననియు దేశబంధు గుప్తగారును, పణిక్కర్ గారును, తీర్మానములు ప్రకటించారు. కానియీ రెండు తీర్మానములను నిరాకరింప జేసెను.

ఈ తీర్మానములమీద ఉపన్యసిస్తూ గోకులభాయి భట్టు గారిలా అన్నారు. ఈ చట్టము అసంకల్పిత చట్టముగా కాపీంపడింగంటె ప్రస్తుతము రెండుసంవత్సరములవరకు మాత్రమే అమలులో ఉంటేటట్లుగా కాపీంచడం మంచిది. రామనాథ గోయింకాగారు యీ చట్టము మూలంగా ప్రజల మనోగతభావాలను కూడా ప్రభుత్వం పరిశీలనం చేసికొన యత్నించుచున్నదన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వకాలంలో యిది నియంతృత్వాధికారం లాగున ఉన్నదన్నారు. ఏదైనా ఒక పత్రికవద్దనుండి రెండు లక్షల రూపాయిల ధరావతు కోరినయెడల ఆ పత్రిక ఆ మొత్తమును చెల్లింపజాలని యెడల, ఆ విధంగా ఆ పత్రికను నిర్మూలించవచ్చును. కనుక కోర్టువారు నిర్ణయించగల ధరావతుకు ఏదైనా హద్దు పరిమితి లో చట్టంలో ఉన్నదా? ఏదైనా ఒక పరిమితిని సెలెక్టు కమిటీ నిర్ణయించవలసింది.

యస్. జి. రంగాగారు యిలా అన్నారు:—"పేరములను ప్రేరేపించే ధోరణిగల వ్రాతలను ఏపత్రిక అయినా ప్రకటించినట్లుగా కన్పిస్తే ఆ పత్రికకు శిక్ష విధించవచ్చునని మూడవ నిబంధనలో ఉంది.

అనుమాన సూచించేటికే శిక్షవిధించవచ్చునని నిబంధించడం చాలా అక్రమం- భిన్న వర్గములవారికి పరస్పర వైరుధ్యం పురిగొల్పేటటువంటి వ్రాతలను నిషేధిస్తూ యీ చట్టంలో కాపీంపబడింది. వర్గములకూ వర్గములకూ స్పర్థలు ఉండడంలో తప్పులేదు. కాని ఆర్థికంగా దుర్బలంగా ఉన్న వర్గమును ఆర్థికంగా బలిష్ఠంచెయ్యాలి ఈ చట్టమును కాపీంచవలసిన జరూరు అగత్యం హోంశాఖా మంత్రికి కన్పించినప్పటికీ, యీ చట్టము రెండు మూడు సంవత్సరాలవరకు అమలులో ఉంటేటట్లు శాశ్వతిక కాలపరిమితిని కొంతి ప్రస్తుతం నిర్ణయించవలసింది. పత్రికా సంపాదకులు తప్పువ్రాతలు వ్రాయకుండా చేయుటకై పత్రికా సంపాదకుల సంఘంద్వారా అట్టి అక్రమ వ్రాతలువ్రాసే పత్రికలను ప్రభుత్వం ముందుగా హెచ్చరించాలి. పత్రికాధిపతుల సంఘంద్వారా ప్రభుత్వము పత్రికా ప్రపంచమును నిగ్రహించవచ్చు. ఆ విధంగా కూడా సాధ్యం కాకపోతే, అప్పుడే కోర్టుద్వారా చర్య జరుపవచ్చును. దేశంలోఉన్న వార్తాసప్లయి సంస్థలు అనగా ప్రెస్ ట్రస్టు ఆఫ్ యిండియా యునైటెడ్ ప్రెస్ ఆఫ్ యిండియా మొదలైనవి ధనికులైన పత్రికాధిపతుల చేతులలో ఉన్నాయి. కాని, రాజకీయ పక్షాభిమానాలతో సంబంధంలేని నిష్పాక్షికాధికార వర్గం చేతిక్రింద యీ వార్తా సంస్థలుండాలి. అట్లాచేయని యెడల నిష్పాక్షికమైన వార్తలు పత్రికలకు లభించవు. కేవలం పత్రికలు ప్రభుత్వాన్ని ఆశ్రయించుకొని దాపోరాం అంటూ ప్రవర్తిస్తున్నాయిగాని నిష్పాక్షికంగా నిజం చెల్లడించే స్వతంత్ర పత్రికలుగా లేవు.

బి. శివరావుగారు (మద్రాసు) యిలా అన్నారు:— 1918 సం॥ లో నేను పత్రికా సంపాదకత్వంలో ప్రవేశించాను. ఈ బిల్లును ప్రచార శాఖామంత్రి ఉపసంహరించుకొని పత్రికా ప్రపంచకమును ఉద్ధరించడంవల్ల చాలా మేలు చేసిన వారౌతారు. దేశంలో అనేక తోరీలు, బందిపోట్లు హత్యలు జరుగుచున్నాయి. ఈ నేరాలన్నీ పత్రికలవల్ల ప్రవేశించ బడుచున్నవేనా? దొంగ తనాలు గూర్చిన కథల్లోలు ప్రదర్శించక బడుతున్నాయి. అవి యీ నేరాలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నాయి.

గోయింకాగారు ఉపన్యాసం కొంతవరకు తెప్పచుండెనా చేతికి సభ ముగిసెను. తిరిగి బుధవారంనాడు సమావేశం జరుగును.

ఎన్నికలలో భార్యా భర్తల మధ్య పోటీ

భార్యను పోటీనుండి తప్పించుటకు భర్త నిరశన దీక్ష

కటక్, సెప్టెంబరు 30: వచ్చే ఎన్నికలలో ఇచట ఓర్పుగా నియోజకవర్గంలో కావసభాస్థానానికి భార్యా భర్తల మధ్య పోటీపడింది. భార్యను పోటీనుండి విరమింపచేయుటకు భర్త నిరశనదీక్ష ప్రారంభించాడు.

భర్తపేరు జాతాయణ పీ ఛార్ పాత్రుడు. ఈయన ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్ర కావసభాసభ్యుడు. తన భార్య శ్రీమతి రత్నమాలిదేవి, తన నియోజకవర్గంనుంచి కావసభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థినిగా పోటీచేయ నిశ్చయించినట్లు తీయనకు తెలియగానే, కావసభ హాలు, కాసుకొని ఉన్న కటక్ జాల్ బంగళాలో నిరశన దీక్ష ప్రారంభించి శాలువరోజుల తరువాత విరమించాడు. యీ లోగా ఒరిస్సా కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సరళాదేవి, ప్రకటన చేస్తూ, రాజకీయాలలో స్త్రీలు యిక్కడ పరిశ్రమ తీసుకోవాలని ఒక సంఘ ప్రధాని నెహ్రూగారు చెబుతుంటే, కొందరు తమ భార్యల భాత, క్రియాస్వాతంత్ర్యాలను సహించలేక పోవడం, ప్రజీవన మార్గాలద్వారా జీవనం చేయడం తగదని అలాంటివాళ్ళు, ప్రజాసేవకులుగాని, కావసభలో ప్రజా ప్రతినిధులుగాని కారని అన్నది. సామంతరనిరశనదీక్ష చూపడం దురదృష్టమని యీమె వర్ణించింది.

నూతన భారత నౌకాదళాధిపతి

బొంబాయి, అక్టోబరు 2: భారత నౌకాదళ సేనాధిపతియగు ఎడ్వర్డు పారీగారు అక్టోబరు 10 తేదీని తమ పదవినుండి విరమిస్తున్నారు. వారి స్థానే రియరు అడ్మిరలు పీకేగారు నూతన భారత నౌకాదళాధిపతిగా అధికార పదవిని స్వీకరిస్తారు. వీరి వయస్సు 51 సం॥ విరు నేడు ఇంగ్లాండునుండి మూసాస్ అనే నౌకమీద బొంబాయికి విచ్చేసిరి. ఈ నౌకమీద వేలాదిమంది ఇండియా రాయబారిగా నున్న సైకేగారు అనబడే ఉద్యోగమును వదలివేసి భార్యా బిడ్డలతో బొంబాయికి వచ్చిరి.

క్షయ వ్యాధి నిర్మూలన కృషి

అమృతకౌర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 1: ఆరోగ్య శాఖామంత్రి శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్ నేటిరాత్రి రేడియో ప్రసంగంచేస్తూ, దేశంలోతుయవ్యాధిని నిర్మూలించడానికి ప్రజలంతా సహకరించాలనీ, తుయవ్యాధి నివారణ విధి సక్రమణ నిమిత్తం ప్రత్యేకమైన స్థానాలను అన్నువేయించి అమ్మస్తున్నామనీ, వాటిని విరివిగాకొని ఈ ఉద్యమాన్ని జయప్రదం అయ్యేటటువంటి బాధ్యత ప్రతి ఒక్క పౌరునిమీదనూ వున్నదనీ ఆమె హెచ్చరించారు.

మద్రాసు కమ్యూనిస్టు డిటెన్యూల కేసు

న్యూఢిల్లీ, అక్టోబరు 1: మద్రాసు కమ్యూనిస్టు డిటెన్యూలు ఏడుగురి కేసును సుప్రీంకోర్టు డివిజన్ బెంచివారు కానిస్టిట్యూషన్ బెంచికి నివేదించారు. 1951 ఫిబ్రవరిలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టానికి సవరణ జరిగింది గనుక తమకౌటిల్యాతి నిర్బంధకారణాలను సూచిస్తూ కోర్టునోటీసులను జారీచేసి వుండవలసిందన్న డెటెన్యూలు వాదాన్ని కోర్టువారు అంగీకరించారు.

ఆచార్యభావేకు 12 ఏండ్ల కుర్రవాని భూదానం

పాగల్, అక్టోబరు 22: బీదలకు పంచిపెట్టే నిమిత్తం నిన్న ఆచార్య భావేగారికి 47 ఎకరాలు లభించాయి. 12 ఏండ్ల కుర్రవాడు ఆచార్యునికి 10 ఎకరాల భూమి సమర్పించాడు. ఈ పైనను కుర్రవాడు తంతిల్లితో ఆలోచించే ఈదానం చేశాడని విచారించగా తెలిసింది. ఆచార్యభావేగారు నిన్న ప్రార్థనాసంతరసభలో ప్రసంగిస్తూ చిన్నచిన్న దానాలుకూడాపట్టడానికి నిశ్చయించుకొన్నామని తెలిపారు.

జపాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం

గాట్లింబర్గ్, అక్టోబర్ 2: "జపాన్‌తో ప్రత్యేక శాంతి ఒప్పందం చేసుకొనటంవల్ల చైనా, రష్యాలు రెచ్చగొట్టబడి యుద్ధానికి దిగే ప్రమాదం ఉన్నదని తెలిస్తే ప్రెసిడెంట్ ట్రూమన్ ఆ విధంగా నిర్ణయించారు. యీ దేదిరింపులకు లొంగిపోవట ఉంటే నిశ్చయానికి అంగీకరించటమే కనుక ఆయన ఆ విధంగా నిశ్చయించారు." అని జపాన్ శాంతిసంప్రదింపులను పరిశీలించిన అమెరికన్ ప్రతినిధి డలెస్ నిన్న ఇక్కడి విల్లడించారు.

మన్న వేలాది దొంగ తనాలు గూర్చిన కథల్లోలు ప్రదర్శింక బడుతున్నాయి. అవి యీ నేరాలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నాయి.

గోయింకాగారు ఉపన్యాసం కొంతవరకు తెప్పచుండెనా చేతికి సభ ముగిసెను. తిరిగి బుధవారంనాడు సమావేశం జరుగును.

వచ్చే సం॥ ప్రపంచ కనీసావసరాలకు చాలిన బియ్యం సప్లయి

వివిధదేశాల ఉత్పత్తిపరిశీలన

సింగపూర్, అక్టోబర్ 2: ప్రపంచంలో బియ్యం దిగుమతిచేసుకొనే దేశాలన్నిటి కనీసావసరాలకు చాలిన బియ్యాన్ని వచ్చే సం॥ ఉత్పత్తిచేయటానికి అవకాశాలున్నట్లు 20 దేశాలకు చెందిన నిపుణులు నేడు జల్లడించారు. అయితే పరిపండించే అన్ని దేశాల్లోనూ పంటను ఎక్కువచేయాల్సిన అవసరంఉన్నదనీ, లభించే సప్లయిలను ఎంతో జాగ్రత్తగా వాడుకోవలసిందనీ వారు హెచ్చరించారు.

ప్రపంచ బియ్యపు సప్లయి సంప్రదింపులసంఘ తృతీయ సమావేశాన్ని నేడిక్కడ ముగిస్తూ వారీ విషయాలు తెలియజేశారు. ఈ నిపుణులు వివిధదేశాల ప్రతినిధులు సమర్పించిన నివేదికలను ఆధారంగా తీసుకుని ప్రపంచ బియ్యపు సప్లయి సమస్యను సమగ్రంగా పరిశీలించారు.

"ఈ సంవత్సరంలో కర్రాలు అగ్నేయాసియా ప్రాంతంలో బాగా లేవని చెప్పవచ్చును. అయితే వాని పూర్తి ఫలితాలను గురించి ఇప్పుడప్పుడే చెప్పలేము. ఇతరప్రాంతాలనుంచి మాత్రం పంటలు బాగా ఉన్నట్లు తెలిసింది." అని వారు తెలియజేశారు.

సమావేశంలో ఇండోనేషియా, సయాం, ఇండోచీనియా, మొదలైనవి పాల్గొన్నవి. బర్మా మాత్రం పాల్గొనలేదు.

అబడాన్‌లోని బ్రిటిష్ పనివారి తొలగింపు

బ్రిటిష్‌ప్రభుత్వం ఏర్పాట్లపై పనివారి విమర్శ

అబడాన్, అక్టోబరు 2: అబడాన్ నుండి తమను కాకలలో బ్రిటనుకు పంపడానికి బ్రిటిషుప్రభుత్వం చేసిన ఏర్పాట్లను ఇక్కడి బ్రిటిషు పనివారు తీవ్రంగా విమర్శించారు.

కాము విమానాలలో బ్రిటనుకు పోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ వారు ఇలా ప్రకటించారు: "ప్రస్తుతం అబడాన్ తీరానికి సమీపంగా ఉన్న యుద్ధనౌక 'మారిషస్' వరకు లాంచీలలో ప్రయాణంచేయడం మాకు అవమానకరం. రహదారిపొడుపునా పర్షియనులు మాగి సమ్ము అవహేళన చేయకమానరు."

అబడాన్‌లో మిగిలిఉన్న బ్రిటిషు పనివారిని అక్కడినుండి బ్రిటనుకు పంపివేసేవరకూ ఫారిన్ ఆఫీస్ ఎన్ఆర్ అరబ్ ప్రాంతంలోని బ్రిటిషు యుద్ధనౌకలను ఉపసంహరించడం జరుగుతుందని బ్రిటిషు రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డు నేడు పెహలాలో ప్రకటించారు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు: "ఖుజిస్తాన్ రాష్ట్రంలోని బ్రిటిషు కాన్సుల్ జనరల్ మేజర్ ఫ్రాన్సిస్ కప్పార్ కూడా మా కాపనివారితో కలసి వస్తే యాబిడిచి నిష్క్రమిస్తారు. మేజర్ కప్పార్ దేశంలో ఉండడానికి సమ్మతించమని పర్షియా కోరిందో జాలక్రితం బ్రిటిషు రాయబార కార్యాలయానికి తెలియపరిచినది. బ్రిటిషు పనివారు అబడాన్‌నుండి దక్షిణ ఇరాక్‌లోని బస్రాకు వస్తున్నారు. 400 మంది భారతీయులు పాకిస్తానీలుకూడా బొంబాయి కరాచి నగరాలకు పంపబడుతున్నారు."

అమెరికన్ చిత్రంపై నిషేధం

కొరియా యుద్ధానికి సంబంధించిన అమెరికన్ చలన చిత్రం "ఐ స్టీల్ హెల్మెట్"ను పర్షియాలో ప్రదర్శించకూడదని ప్రధాని డాక్టర్ మొసాడిక్ నేడు నిషేధించారు.

బ్రిటిష్ మంత్రివర్గం

స్కార్బరో, అక్టోబరు 3: ప్రస్తుతం కార్మికపక్ష మహాసభ సందర్భంలో ఇక్కడ ఉన్న బ్రిటిషు మంత్రులు గత రాత్రి ఇక్కడ సమావేశమై, అవసరమైతే మంత్రివర్గాన్ని ఇక్కడి సమావేశపరచడానికి నిశ్చయించారు. ప్రధాని అట్లీ, విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్, రక్షణ శాఖామంత్రి షీన్‌వాల్ విదేశాంగ శాఖా మంత్రి నిన్నటి చర్చలలో పాల్గొన్నారు.

క్రీడా రంగం

మద్రాసు టేబుల్ టెన్నిస్

మద్రాసు, అక్టోబరు 3: సంస్కృతి లక్ష్మీ విలాసభ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు పైనలు ఆటలు నిన్న సాయంకాలం జరిగినవి. వాటి ఫలితము లిట్లున్నవి: పురుషుల సింగిల్సు నందు కె. వి. ఎస్. రావు, ఎం. ఎస్. రామకృష్ణను ఓడించెను. డబుల్సునందు వి. శివరామకృష్ణ, ఎం. ఎస్. రామకృష్ణ, కె. వి. ఎస్. రావు, వి. ఎస్. మురళీధర్‌లను ఓడించారు. బాలికల మొదలిగు సింగిల్సునందు కె. నరసింహన్, ఎస్. లోకుద్రస్వామిని ఓడించెను.

మద్రాసు టెన్నిస్ లీగ

మద్రాసు టెన్నిస్ లీగ్ నందు మంగళవారం సాయంకాలం మద్రాసు జింఖానా క్లబ్బు, త్యాగరాయనగర్ స్పోర్ట్సు క్లబ్బును 8-1 ఆటలతో ఓడించారు.

మద్రాసు హాకీ లీగ

మద్రాసు హాకీలీగ్ నందు మంగళవారం సాయంకాలం మద్రాసు యూనైటెడ్ క్లబ్బు జట్టువారు పదరన్ రైల్వే జట్టువారు జరిగినదానిలో ఆట జరుగలేదు.

ఆంధ్ర మహిళా సభకు భారత ప్రభుత్వ సహాయం

రు. 80 వేలు మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: మద్రాసు ఆంధ్ర మహిళా సభవారు స్థాపించిన నర్సింగుహోమ్, నర్సింగ్ శిక్షణ కేంద్రాలకుగాను 80 వేలను ప్రారంభిక వ్యయంకింద మరియు, ఏడాదికి 15 వేలనూ ఇవ్వటానికి భారత పార్లమెంటు నేడు అంగీకరించింది.

ఈ పథకంకింద ప్రస్తుతానికి 20 మంచాలతో నర్సింగ్ హోమునూ, 12 మంది విద్యార్థినులకు అగ్రిలరీనర్సింగ్, మంత్రసానులకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని నెలకొల్పటానికి నిశ్చయించబడింది. దీనికోసం మొదట్లో 160 వేలూ, ఆ తరవాతి ఏడాదికి 80 వేలూ ఖర్చు అవుతుందని అంచనా వేయబడ్డది. భవన నిర్మాణంకోసం మద్రాసు ప్రభుత్వం 40 వేలు ఖరీదుచేసే స్థలాన్ని ఇచ్చివున్నది.

అగ్రిలరీ నర్సులకూ, మంత్రసానులకూ శిక్షణ ఇవ్వటమన్నది ఇంత వరకూ మిశ్రమ రాష్ట్రం లో నూ లేదు. ఆంధ్రమహిళా సభవారు ఈ రంగంలో ముందడుగు వేస్తున్నారని కేంద్ర ఆర్థిక స్థాయిసంఘం తన నివేదికలో గుర్తించినదూ ఉన్నది.

ఏడాదికి 15 వేల చొప్పున ఇచ్చే గ్రాంటు 5 సంవత్సరాలు ఇవ్వబడుతుంది.

ప్లానింగ్ కమిషన్ తన పథకంలో ఈ కార్యక్రమంకింద 180 వేలు ఖర్చు పెట్టాలని ప్రతిపాదించింది. శ్రీమతి అమ్ము స్వామినాథన్ గ్రాంటును బలపరుస్తూ మహిళా సభవారు కొనసాగిస్తున్న ఉత్తమ కార్యక్రమాలను ప్రశంసించారు.

పారిశ్రామికాభివృద్ధికై ఫ్రెంచివారి సహాయం

హరికృష్ణ మెహతాబ్ ప్రకటన

పారిస్, అక్టోబరు 3: భారతదేశం తన పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమానికి కావలసిన మూలధనాన్ని, సాంకేతిక సహాయాన్ని ఫ్రాన్సుదగ్గర సంపాదించటానికి కృషి చేస్తున్నదని భారత పారిశ్రామిక మంత్రి హరికృష్ణ మెహతాబ్ నేడిక్కడ ప్రకటించారు.

లండన్‌లో ఇటీవల జరిగిన కామన్వెల్త్ సప్లయి సమావేశంలో పాల్గొని, ఆయన రెండు రోజులనుండి ఫ్రెంచి ఆర్థిక వేత్తలతోనూ, ఆర్థిక శాఖోద్యోగులతోనూ, పారిశ్రామికులతోనూ సంప్రదింపులు జరిపారు. తాను త్వరలో స్విట్జర్లాండ్‌కు అయలుదేరతారు.

"ఉక్కు, తదితర లోహ పరిశ్రమలను ఇండియాలో తక్షణం నెలకొల్పటం, అభివృద్ధిచేయటం అవసరం. ఇందులో ఫ్రాన్సు ఎంతవరకు సహాయపడగలదో తెలుసుకొనటానికి ఇక్కడికి వచ్చాను. బ్రిటన్ ఆయుధోత్పత్తి కార్యక్రమంవల్ల మాకు సప్లయిలు తగ్గవచ్చును. కనుక ఇతరప్రాంతాలనుంచి సమకూర్చుకొన్నాము," అని ఆయన వివరించారు.

అమెరికన్ ప్రాజక్టు నిపుణులు

వాషింగ్టన్, అక్టోబర్ 3: ఇండియా జలధారాలను అభివృద్ధిచేసే కార్యక్రమంలో అమెరికన్ నిపుణుల సహాయాన్ని సంపాదించే నిమిత్తం వచ్చే 12 నెలలలోనూ భారత ప్రభుత్వం లక్ష డాలర్లను ఖర్చు పెడుతున్నదని కేంద్రభారతి నీటిపారుదల సంఘాధ్యక్షుడు ఎ. ఎన్. ఖోస్లా నేడిక్కడ ప్రకటించారు. బంజరుభూముల పాసుబడి విషయమై ఇండియా, అమెరికాలకు ఢిల్లీలో నేడే ఒప్పందం జరిగింది.

మధ్యభారత్‌లో నెహ్రూ ఎన్నికల ప్రచారము

గ్వాలియర్, అక్టోబరు 3: వచ్చే ఎన్నికల సందర్భాన కాంగ్రెసు అధ్యక్షులు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు మధ్యభారత్‌లో అక్టోబరు 27 నుండి మూడురోజుల సంచారం చేస్తారని తెలుస్తున్నది. కాంగ్రెస్ అధ్యక్షుడైన తరువాత ఆయన మధ్యభారత్ రావడం ఇదే మొదట.

పూనాకు 400 మైళ్ళలో భూకంపం

పూనా, అక్టోబరు 3: ఇక్కడికి 400 మైళ్ల దూరంలో భూకంపం సంభవించినట్లు ఇక్కడి సీస్మాగ్రాఫ్ యంత్రాలు నేటిఉదయం 5-54 గంటలకు సూచించినది.

విశాఖపట్టణము మునిసిపాలిటి బెండరు నోటీసు

సుమారు రు 86,000/- ల

ఖర్చున రోడ్లపై నుంచి చెత్త వేయరు వేయుం 18 పనులు చేయుటకుగాను సీలు చేసిన కవర్లలో బెండర్లు విశాఖపట్టణం మునిసిపాలిటీ కమీషనరుగారి చే మునిసిపాలిటీలో 25-10-1951 తేది సా. 4 గం॥ల వరకు తీసుకొనబడును. 25-10-51 తేది మునిసిపల్ ఆఫీసులో సాయంత్రము 4-30 గంటలకు అందట హాజరగు బెండరర్ల సమక్షమున పదరు బెండర్లు తెరవబడును. రు 1/- చెల్లించి మునిసిపల్ యింజనీరునుండి బెండరు పత్రములు, బెండరు నోటీసు, ఇతర కంట్రాక్టు డాక్యుమెంట్లు పొందవచ్చును.

(సం) పి. ఎస్. వాసుదేవన్,

కమీషనరు.

రేడియో

అక్టోబరు 5 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలోనూ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 దాసరి సూర్యనారాయణ జానపద్యరం 6-10 స్థానిక వార్తలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) పి. పి. కోమల 6-30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగు కవుల లోకపరిశీలన శ్రీ నాయుడు ప్రసంగం బాలవి కార్యక్రమం కల్పాటి వీరరాఘవ విశేషాలు ప్రకటనలు వరకు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం అపాత్ర భూదాన యజ్ఞము 7-30 కన్నడ ప్రసంగం 7-45 (ఎ) వరకు 8 మరియమన వారకు 9 (ఎ) వరకు 9-30 లోకల రోగిక విద్యార్థులు 10 అయ్యల రామాయణ కీర్తనలు ప్రయోగ వరవింహాపాత్ర 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేడ కార్యక్రమ సమీక్ష 7-30 శాస్త్రీయ సంగీతం 8 ఆంగ్లమున వా॥ 8-15 శాస్త్రీయ సంగీతం 8-30 బ్యాలివిసార్ అహమ్మద్ ఖాన్ 8-50 గాత్ర సంగీతం

మ॥ 11-30 మహాదేవ్ వియోగిమహేష్ (బి) 1 జాత్రే (బి) 1-10 తబలావాద్య (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 ప్రేమాంజలి (బి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 అరవ కాపోదరాదార్యుడు 7 వి. పిం 7-30 వార్తా (బి) 7-45 సంస్కరణోద్యమం 8 కన్నడ పాపమాలిని 8-30 వి. శ్రీ కంకయ్యర్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం 9-30 (బి) వరకు 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) ఎస్. జి పిల్లస్వ తంజావూర్ అమ్మణ్ణాచార్యులు 7-30 (ఎ) వరకు.

మ॥ 12 వార్తలు కార్యక్రమం 12.30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీత మాలిక (బి) రైలాయల్సు. రంపారం, జామరు కర్, జానకమాదాస్, మహర్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీ సంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 వయోలిన్ నిలయ విద్యార్థులకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 (ఎ) వరకు 6-30 సాయం సంగీతం (బి) ఎలాయక్ఖాన్ సితార్ అలీ అక్బర్ ఖాన్ సారోద్ కల్యాణ్ జోడ్ 6 ఉదయ 6-30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగు కవుల లోకపరిశీలన శ్రీ నాయుడు ప్రసంగం బాలవి కార్యక్రమం కల్పాటి వీరరాఘవ విశేషాలు ప్రకటనలు వరకు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం అపాత్ర భూదాన యజ్ఞము 7-30 కన్నడ ప్రసంగం 7-45 (ఎ) వరకు 8 మరియమన వారకు 9 (ఎ) వరకు 9-30 లోకల రోగిక విద్యార్థులు 10 అయ్యల రామాయణ కీర్తనలు ప్రయోగ వరవింహాపాత్ర 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేడ కార్యక్రమ సమీక్ష 7-30 శాస్త్రీయ సంగీతం 8 ఆంగ్లమున వా॥ 8-15 శాస్త్రీ